




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 59 | శుక్రవారం 28-02-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..


నేడు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్

## మీనాక్షి రాక

గాంధీభవన్‌లో ఫ్లెక్సీల ఏర్పాటుకు నో



**హైదరాబాద్,ఫిబ్రవరి27:**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల నూతన బాధ్యురాలుగా నిమితులైన మీనాక్షి నటరాజన్ శుక్రవారం హైదరాబాద్ రానున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఇకపై బ్యానర్లు, కటౌట్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని ఆ పార్టీ నేతలతోపాటు కేడర్‌ను ఆదేశించింది. ఆమె నియామకం ఖరారు అయిన తర్వాత... తొలిసారిగా శుక్రవారం హైదరాబాద్ వస్తున్నారు.దీంతో ఆమెకు స్వాగతం పలికేందుకు పార్టీలోని నేతలంతా సమాయత్తమవుతోన్నారు. మీనాక్షి నటరాజన్.. హైదరాబాద్ వస్తున్న సందర్భంగా భారీ ఫ్లెక్సీలు, కటౌట్లు, బ్యానర్లు ఏర్పాటు చేయవద్దని.. అలాగే శాలువాలు, బోకేలు తీసుకు రావద్దంటూ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పార్టీ శ్రేణులను ఆదేశించారు. గాంధీ భవన్ ఆవరణలో పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీతోపాటు రాహుల్ గాంధఈ ఫొటోలు మాత్రమే ఉండాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో గాంధీ భవన్ ఆవరణలో ఉన్న ఇతర నేతల ఫొటోలు, కటౌట్లను సిబ్బంది తొలగించారు. ఇక మీనాక్షి నటరాజన్ రాకతో గాంధ భవన్ రూపు రేఖలు మారనున్నాయనే ఓ చర్చ సైతం ప్రారంభమైంది. మరోవైపు నేడు గాంధీ భవన్‌లో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి మీనాక్షి నటరాజన్ హాజరుకానున్నారు. అలాగే పార్టీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు సీనియర్లు సైతం హాజరు కానున్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలిగా ఇటీవల వరకు దీపా దాస్ మున్షి వ్యవహరించారు.

ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారంపై...

# ప్రభుత్వం చొరవ

- వివాదాల పరిష్కారానికి అంగీకారం - ఎమ్మార్ ప్రతినిధులతో సింఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్,ఫిబ్రవరి27(ఆర్‌ఎన్‌ఎ): ఎమ్మార్ ప్రాపర్టీతో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. వారి న్యాయకమిటీ అందించే సూచనలు,సలహాలు స్వీకరిస్తామని తెలిపింది. వివిధ కేసులతో పెండింగ్‌లో ఉన్న తమ ప్రాజెక్టుల వివాదాలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించింది. గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మార్ ప్రతినిధులతో సమావేశమయ్యారు.

ఎమ్మార్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అలబ్బర్, భారత్‌లో యూఏఈ మాజీ రాయబారి డాక్టర్ అహ్మద్ అల్ బన్నా, ఎమ్మార్ గ్రూప్ సీఈవో అమిత్ జైన్, ఆ కంపెనీ ఇంటర్నేషనల్ అ్గ÷ర్స్ హెడ్ ముస్తఫా అక్రమ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి,పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, ఈ సమావేశంలో పాల్గొన్నారు. 2001లో ఉమ్మడి రాష్ట్రంలో దుబాయ్‌కు చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ హైదరాబాద్లో కన్వెన్షన్ సెంటర్, హోటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాలు తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుంది. ఏపీఐఐసీతో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని అప్పట్లో సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయి. ఏజెన్సీల దర్యాప్తులు, కోర్టుల్లో విచారణలు కొనసాగుతున్నాయి.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత 2015 అక్టోబర్‌లో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎమ్మార్ ప్రాపర్టీస్ కు సంబంధించిన ప్రాజెక్టుల వివాదాల పరిష్కారానికి చీఫ్ సెక్రెటరీ సారథ్యంలో అయిదుగురు సెక్రెటరీల కమిటీని ఏర్పాటు చేసింది. మరోవైపు కేంద్ర విదేశాంగశాఖ, సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియాకూడా ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. ఎమ్మార్ ప్రతినిధులతో జరిగిన చర్చల సందర్భంగా ఈ అంశాలన్నింటినీ అధికారులు ముఖ్యమంత్రికి నివేదించారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జ్ షీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారాన్ని పరిష్కరించేందుకు 2015లో చీఫ్ సెక్రటరీ నేతృత్వంలో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అదనంగా న్యాయ నిపుణులతో కూడిన కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

బెంగాల్లో దొంగ ఓట్లను

## చేర్పించిన బిజెపి

ఇసి సహకారంతో నకిలీ ఓటర్లను చేర్పించారు

వీటిని తొలగించకుంటే..

ఇసి ముందు ధర్నా చేస్తాం

బెంగాల్ సిఎం మమతా బెనర్జీ హెచ్చరిక



**కోల్‌కతా,ఫిబ్రవరి27:**
పశ్చిమ బెంగాల్ ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. ఎన్నికల సంఘం సాయంతో ఇతర రాష్ట్రాల నుంచి నకిలీ ఓటర్లను తమ రాష్ట్ర జాబితాలో భాజపా చేర్చుతోందని దుయ్యబట్టారు. వెంటనే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే ఎన్నికల సంఘం కార్యాలయం ముందు నిరవధిక దీక్ష చేపడతానని హెచ్చరించారు. తృణమూల్ కాంగ్రెస్ సమావేశంలో మాట్లాడిన దీదీ భారత ఎన్నికల ప్రధాన కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్‌ను నియమించడంపైనా ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘాన్ని కూడా భాజపా ప్రభావితం చేస్తోందని ఆరోపించారు. 2006లో భూసేకరణ వ్యతిరేక ఆందోళనల క్రమంలో చేపట్టిన 26 రోజుల నిరాహార దీక్షను ఆమె గుర్తుచేశారు. ఓటర్ల జాబితాను సరిచేసి, తప్పుడు ఓటర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈసీ కార్యాలయం ముందు దీక్ష చేపడతానని అన్నారు. ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు హరియాణా, గుజరాత్ ఓటర్లను తమ రాష్ట్ర జాబితాలో చేర్చుతోందని మమతా బెనర్జీ ఆరోపించారు.

ఐక్యత కోసం జరిగిన

# మహా యజ్ఞం..

కుంభమేళాతో ప్రపంచమే ఆశ్చర్య పోయింది

ఎవరికైనా అసౌకర్యం కలిగితే క్షమించండి

కుంభమేలా ముగింపుపై మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి27:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక 'మహాకుంభమేళా' ఘనంగా ముగిసింది. 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళా విశేషాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బ్లాగ్‌లో రాశారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం అంత సులువు కాదన్నారు. ఏర్పాట్ల విషయంలో భక్తులెవరైనా అసౌకర్యానికి గురైతే గనుక అందుకు క్షమించాలని కోరారు. 'ఐక్యత కోసం జరిగిన మహాయజ్ఞం దిగ్విజయంగా ముగిసింది. భారతీయ ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచింది. అంచనాలను మించి వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. భారత్ కొత్త శక్తితో ముందుకుసాగుతోందని, నవ భారత్‌ను నిర్మించే కొత్త శకం వచ్చిందని చెప్పేందుకు ఇదే నిదర్శనం అని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని దేనితోనూ పోల్చలేం. త్రివేణి సంగమం నదీ తీరానికి అన్ని కోట్ల మంది ఎలా వచ్చారా? అని యావత్ ప్రపంచం ఆశ్చర్యపోతోంది. ఈ భక్తులెవరికీ అధికారిక ఆహ్వానాలు పంపలేదు. అయినా పవిత్ర సంగమంలో పుణ్యస్నానాల కోసం వారంతా తరలివచ్చారు. నదిలో స్నానమాచరించిన తర్వాత వారి ముఖాల్లో కన్పించిన సంతోషం, సంతృప్తి నేనెప్పటికీ మర్చిపోలేను. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు చాలామంది వ్యయప్రయాసలకోర్చి కుంభమేళాకు రావడం ఆనందంగా ఉందని మోదీ రాసుకొచ్చారు. ఈసందర్భంగా మహాకుంభమేళాను విజయవంతం చేసిన యూపీ ప్రభుత్వం, సహకరించిన ప్రయాగ్‌రాజ్ ప్రజలు, భక్తులకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. 'ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించడం అనేది అంత సులువు కాదని తెలుసు. మా పూజల్లో ఏదైనా లోపం ఉంటే క్షమించాలని ఆ గంగా, యమునా, సరస్వతి మాతలను ప్రార్థిస్తున్నా. భగవంతుని స్వరూపాలుగా భావించే భక్తులకు సేవ చేయడంలో ఏదైనా లోపం ఉంటే అందుకు ప్రజలు కూడా క్షమించాలని కోరుతున్నా' అని మోదీ రాసుకొచ్చారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు సాగిన మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. సామాన్య పౌరులతో పాటు పలువురు రాజకీయ, సినీ రంగాలకు చెందిన ప్రముఖులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఫిబ్రవరి 10, ప్రధాని మోదీ ఫిబ్రవరి 5న కుంభమేళాను సందర్శించి పుణ్యస్నానం చేశారు.

## రెండుమూడు నెలల్లో టన్నెల్ పనుల పునఃప్రారంభం

### మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి27:** రెండు, మూడు నెలల్లో ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పనులు పునః ప్రారంభిస్తా మని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేస్తామని అన్నారు.. పదేళ్లపాటు బీఆర్‌ఎస్ అధికారంలో ఉందని.. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ అనుమతుల గురించి మాట్లాడుతున్నారని చెప్పారు. అప్పుడు మాట్లాడని నేతలు ఇప్పుడు మాట్లాడటం విడ్డూరంగా ఎందని విమర్శించారు. మాజీ మంత్రి హరీష్‌రావు మాటలు పూర్తి అబద్ధాలు, గొబెల్స్ ప్రచారమేనని విమర్శించారు. ఎస్‌ఎల్బీసీ ద్వారా 30 టీఎంసీలు గ్రావిటీ ద్వారా వస్తుంటే బీఆర్‌ఎస్ నేతలె పనులు వదిలిపెట్టి వెళ్లారని చెప్పారు. వాళ్లు సరైన పని చేసి ఉంటే తెలంగాణలో 30 టీఎంసీలు నీళు వచ్చి మూడు నాలుగు లక్షల ఎకరాల నల్గొండ భూములు సాగులోకి వచ్చేవని అన్నారు.

ఉట్టిపడిన అదివాసి ధార్మిక వాసనల నడుమ

## "రచ్చకోటలో మహాశివరాత్రి రాజ్ గోండు సంబురాలు"

శ్రీ రాజరాజేశ్వర స్వామి అడెల్లి పోసవ్వ , జంగుబాయి రచ్చకోట క్షేత్రంలో ఘనంగా నిర్వహించిన మహా శివరాత్రి ఉత్సవాలు...

మహారాజ్ జాలిష్ రావు. పంద్రం ఆధ్వర్యంలో గోండీ సంప్రదాయ పద్ధతుల్లో విశిష్టమైన పూజలు

శ్రీ రాజరాజేశ్వరస్వామి అడెల్లి పోసవ్వ , జంగుబాయ్ లకు ప్రత్యేక పూజలు

ఫిబ్రవరి 25న మంగళ వారం రోజున పంద్రం వారి ఆడబిడ్డలచే అడెల్లి పోచమ్మ తల్లిని బుర్దపల్లి నుండి రచ్చకోట గుడికి చేర్చుట

మహాశివ రాత్రి రోజున తల్లులకు, రాజరాజేశ్వర స్వామికి అభిషేకం, పుష్పార్చన, ప్రత్యేక పూజలు, శివరాత్రి జాగరాలు.

మహా శివరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక అతిధిగా పాల్గొన్న కోయపుణ్యం ధర్మప్రచారక్, ఆదివాసీ 9తెగల సమన్వయ కర్త చుంచు రామకృష్ణ (విద్యుత్ అధికారి)



"నిర్మల్ జిల్లా మామడ మండలం రచ్చ కోట గ్రామంలో ఆదివాసి రాజ్ గోండ్ తెగ వారిచే ప్రత్యేక శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శివ రాత్రి ఉత్సవాల్లో భాగంగా రాజరాజేశ్వర స్వామి మరియు అడెల్లి పోసవ్వ, జంగుబాయ్ తల్లులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిమ ఆదివాసీ సంప్రదాయం ప్రకారం పూజలు, తుడుం, కాలీకోమ్ ,పిప్రీ వాయిద్యాల నడుము శివరాత్రి ఉత్సవాలు అత్యంత అంగరంగ వైభవంగ జరిగింది .మహారాజ్ జాలిష్ రావు పంద్రంచే నిర్వహించిన ఈ ప్రత్యేక పూజల్లో , ప్రత్యేక అతిధిగా కోయ పుణ్యం ధర్మం ప్రచారక్, ఆదివాసీ 9తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ విద్యుత్ శాఖ అధికారి పాల్గొన్నారు."

2 లో..

## ఉట్టిపడిన ఆదివాసి ధార్మిక వాసనల నడుమ

# “రచ్చకోటలో మహాశివరాత్రి రాజ్ గోండు సంబురాలు”

శ్రీ రాజరాజేశ్వర స్వామి అడెల్లి పోసవ్వ , జంగుబాయి రచ్చకోట క్షేత్రంలో ఘనంగా నిర్వహించిన మహా శివరాత్రి ఉత్సవాలు...

మహారాజ్ జాలిష్ రావు. పంద్రం ఆధ్వర్యంలో గోండీ సంప్రదాయ పద్ధతుల్లో విశిష్టమైన పూజలు

శ్రీ రాజరాజేశ్వరస్వామి అడెల్లి పోసవ్వ , జంగుబాయ్ లకు ప్రత్యేక పూజలు

ఫిబ్రవరి 25న మంగళ వారం రోజున పంద్రం వారి ఆడబిడ్డలచే అడెల్లి పోచమ్మ తల్లిని బుర్దపల్లి నుండి రచ్చకోట గుడికి చేర్చుట .

మహాశివ రాత్రి రోజున తల్లులకు, రాజరాజేశ్వర స్వామికి అభిషేకం, పుష్పార్చన, ప్రత్యేక పూజలు, శివరాత్రి జాగరాలు.

మహా శివరాత్రి ఉత్సవాల్లో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న కోయపుణ్యం ధర్మప్రచారక్, ఆదివాసీ 9తెగల సమన్వయ కర్త చుంచు రామకృష్ణ (విద్యుత్ అధికారి)

**“నిర్మల్ జిల్లా మామడ మండలం రచ్చ కోట గ్రామంలో ఆదివాసి రాజ్ గోండ్ తెగ వారిచే ప్రత్యేక శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శివ రాత్రి ఉత్సవాల్లో భాగంగా రాజరాజేశ్వర స్వామి మరియు అడెల్లి పోసవ్వ, జంగుబాయ్ తల్లులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిమ ఆదివాసీ సంప్రదాయం ప్రకారం పూజలు, తుడుం, కాలీకోమ్ ,పిప్రీ వాయిద్యాల నడుమ శివరాత్రి ఉత్సవాలు అత్యంత అంగరంగ వైభవంగ జరిగింది .మహారాజ్ జాలిష్ రావు పంద్రంచే నిర్వహించిన ఈ ప్రత్యేక పూజల్లో , ప్రత్యేక అతిధిగా కోయ పుణ్యం ధర్మం ప్రచారక్, ఆదివాసీ 9తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ విద్యుత్ శాఖ అధికారి పాల్గొన్నారు.”**



**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ ఫిబ్రవరి 27:**
రచ్చకోటలో మహా శివరాత్రి ఉత్సవం ఘనంగా జరిగింది మహా శివరాత్రికి ముందు ఫిబ్రవరి 25 న రాజ్ గోండ్ ఆరాధ్య దైవం అయిన ఆడెల్లి పోసవ్వ తల్లిని ప్రక్క గ్రామం లో వుండే బురద పెల్లి నుండి రాజ్ గోండు ఆడబిడ్డలు కొడప ఇందు భాయ్, ఆర్కా లక్ష్మీబాయి లతో కూడిన బృందం తీసుకొచ్చారు. ప్రత్యేక వాయిద్యాలతో మరియు పూజ విధానం నడుమ అడెల్లి పోసవ్వ తల్లిని గుడికి చేర్చారు, రచ్చకొట చుట్టూ ఉన్న గ్రామాల్లోని రాజ్ గోండ్ తెగ కు చెందిన కుటుంబాలు, అబాల గోపాలం రచ్చకోట మహారాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు.మహా శివ రాత్రి ఉత్సవంలో భాగంగా అడెల్లి పోసవ్వ తల్లికి, జంగుబాయి తల్లికి మరియు రాజరాజేశ్వర స్వామికి అభిషేకం తో పాటు నూతన వస్త్ర అలంకరణ చేసారు.

గుడిని మొత్తంగా పంచ అభిషేకాలతో శుద్ధి చేసారు. తర్వాత పుష్పాలంకరణ చేసారు. 5 భోనాలను జంగుబాయ్ గుడినుండి అడెల్లి పోశవ్వ తల్లి చెంతకు తీసుకు వెళ్ళారు.రాజ్ గోండు వంశీయ ఆడబిడ్డలు మరియు పంద్రం వంశీయ కుటుంబాలు ఆదివాసి మేళ తాళాలు డోలీశబ్దాలు పూనకాలతో గుట్టపై ఉన్న అడెల్లి పొచమ్మ గుడికి భయలెల్లారు, వీరితో పాటుగా రచ్చకోట చుట్టూ ఉన్న రాజ్ గోండు కుటుంబాలు నైవేద్యం, పిండి వంటలను వెంటతీసుకుని పోచమ్మ గుడికి బయలు దేరారు సుమారు ఒక గంట సమయం బోనాలు చెల్లించిన ప్రక్రియ మొత్తం అత్యంత అదిమ ఆదివాసీ సంప్రదాయ ధార్మిక వాతావరణాన్ని చోటు చేసుకుంది.గుడి పైకి వెళ్లే క్రమం లో దేవరల పూనకాల తో అత్యంత ఉత్కంఠను సంతరించుకున్నాయి. బుధవారం మహా శివ రాత్రి రోజు మధ్యాహ్నం మొత్తం గా ఆదివాసీ మహిళలు ప్రత్యేక మైన డోలు వాయిద్యాలతో లయ బద్ధమైన నృత్యలతో ఆసక్తిని రేకెత్తించారు. సంతానం పొందిన తల్లిదండ్రులు, పుట్టిన పిల్లల తల నీలాలు, కోరిన కోర్కెలు తీరిన భక్తుల మొక్కులు తీర్చుకున్న%జ%విధానం అత్యంత స్ఫూర్తి దాయకం . “మహా శివరాత్రి రోజున భక్తులు వారి వారి కోర్కెలు సమస్యలు తల్లి ఆశీస్సులతో తీర్చుకున్నవారు వారి పిల్లలు కుటుంబాలు, తల్లికి తల నీలాలు ఇచ్చే తంతు అత్యంత స్ఫూర్తి దాయకంగా నిలిచింది . మేనమామలు తలనీలాలు తీసే పనిలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు.ఈ తల నీలాలు ఇచ్చే తంతు మొత్తంగా ఆదివాసీ కుటుంబాల్లో ఐక్యతతో కూడిన బలమైన బంధాలను ఏర్పాటు చేసింది. సంస్కృతిని వడిసి పట్టింది. తర్వాత తరాలకు వారి ఆచార వ్యవహారాలు కట్టు బాట్లను దిశా నిర్దేశం చేసింది”. తర్వాత మహాశివరాత్రి రోజు మధ్యాహ్నం 3గం” ల అనంతరం క్షేత్రంలో సిద్ధమైన అన్న ప్రసాదాలు తీసుకుని , కొంత మంది ఆదివాసీ కుటుంబాలు తిరుగు ప్రయాణం పట్టే క్రమం ఆదివాసీల బంధువుల్లో భావోద్వేగాలకు గురి చేసింది. ప్రత్యేక మైన పాటలు పాడుతూ నిష్క్రమించగా. ఇంకొద్ది మంది రాత్రంతా జంగో లింగో భజనలు చేస్తూ శివరాత్రి జాగరాలు చేసారు.





## భారత స్వాతంత్ర్య ఉద్యమంలో

# చంద్రశేఖర్ ఆజాద్ కీలకపాత్ర

**సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి**



తొలి సమయం డెస్క్ ఫిబ్రవరి 27:
భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చంద్రశేఖర్ ఆజాద్ కీలకపాత్ర పోషించారని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి అన్నారు. సిపిఐ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో చంద్రశేఖర్ ఆజాద్ 94వ వర్ధంతి బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూభారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యవాదులు నుండి విముక్తి కావాలని, తొందరగా ఈ దేశం నుండి వారి వెళ్లిపోవాలని నినదించిన మహా గొప్ప విప్లవకారుడు చంద్రశేఖర్ ఆజాద్ అని, ఆయన ఆశయ సాధన కోసం నేటి యువత కృషి చేయాలని అన్నారు. దేశంలో, ప్రపంచంలో పెను మార్పులు వస్తున్న సందర్భంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, మతోన్మాదానికి వ్యతిరేకంగా, కులోన్మాదానికి వ్యతిరేకంగా, మూఢవిశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలపరిరక్షణ కోసం లౌకిక ప్రజాస్వామ్యాన్ని పరిరక్షణ కోసం భారత రాజ్యాంగాన్ని కాపాడడం కోసం యువత ప్రజలం చైతన్యం చేయుటకు రాజకీయాల్లో కి రావాలని అన్నారు. దేశంలో వామపక్ష పార్టీలను ప్రజా ఉద్యమాలను బలపరచడం కోసం కలిసి రావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ నేదునూరి జ్యోతి యువతను కోరారు. భారత స్వతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ . రాజ్ గురు.. సుఖదేవ్ లాంటి. అనేకమంది విప్లవకాలను సమీకరణ చేసి స్వాతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ వారి చేతుల్లో నుండి దేశానికి స్వాతంత్రం సిద్ధించుట కోసం అహోరాత్రులు కృషి చేసి ప్రాణ త్యాగం చేసిన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ భారత చరిత్రలో ఒక వేగుచుక్కగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు మునగాల బిక్షపతి, నేదునూరి రాజమౌళి, కొట్టేపాక రవి, బత్తిని సదానందం, వేల్పుల సారంగపాణి, మాలోత్ శంకర్ నాయక్, దామెర సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరిగే హింసకు

# వ్యతిరేకంగా పోరాడుదాం

**మార్చి 1 నుండి 8 వరకు జరిగే మహిళ దినోత్సవం జయప్రదం చేయండి...**

**ప్రగతిశీల మహిళా సంఘం(పి ఓ డబ్ల్యు)**



**తొలి సమయం, మహబూబాబాద్ ఫిబ్రవరి 27:**
దేశంలో రాష్ట్రంలో మహిళలపై రోజురోజుకు జరుగుతున్న హత్యలు అత్యాచారాలకు వ్యతిరేకంగా మహిళలు ,ప్రగతిశీల శక్తులు ,ప్రజాస్వామ్యవాదులు ఉద్యమించాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పూకే పద్మ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని బట్టు అంజయ్య భవన్లో పి ఓ డబ్ల్యు జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా అనేక సంక్షోభాలు, సమస్యల మధ్య జరుపుకుంటున్నారు. అర్థ భూస్వామ్య, పితృ స్వామిక వ్యవస్థలో సమాజంలో కుటుంబంలో నిరంతరం హింస అణచివేత కొనసాగుతోంది. ముఖ్యంగా దళితులు, మైనారిటీలు వర్గాలకు చెందిన మహిళలు దాడులకు గురవుతున్నారు. కులాంతర, మతంతర వివాహాలు చేసుకున్న మహిళలపై విపరీతమైన దాడులు చేస్తున్నారు .మరి ముఖ్యంగా 2014 కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినటువంటి ఇవి మరింతగా జరుగుతున్నాయి. వీటన్నిటికీ వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలని అదేవిధంగా హైదరాబాదులో జరిగే 72 వ ప్రపంచ స్థాయి అందాల పోటీలను నిర్వహించకుండా అడ్డుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఆత్మగౌరవం దేశ రక్షణ కోసం పోరాడే పాలస్తీనా మహిళలకు ఈ సందర్భంగా విప్లవ జేజేలు తెలియజేశారు. ప్రపంచ మహిళల ప్రజాస్వామ్య పోరాటాల మమేకం కావాలని, రాజ్యాంగబద్ధ ప్రజాస్వామిక హక్కులను పునరుద్ధంరింప చేయాలని ఊపాను రద్దు చేయాలని పిలుపునిచ్చారు.ఇంకా ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు తిరుపతమ్మ, గుజ్జు కృష్ణవేణి తుడుం అనురాధ, ఎండి కవిత,పొన్నం రమ, బట్టు బిన్నమ్మ శివారపు శారద ఎస్కే యాకమ్మ ఉడుగుల కనకమ్మ,కందుకూరి యశోదలు పాల్గొన్నారు.


## లాల్ సింగ్ నాయక్‌కు

# గ్రంధాలయ చైర్మన్ పదవి ఇవ్వాలి

**ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా ఇంచార్జి బట్టు అరుణ్ నాయక్**



**తొలిసమయం, కొత్తగూడెం ఫిబ్రవరి :**



లంబాడాలకు నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలని ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా ఇంచార్జి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 5 ఎస్టీ నియోజక వర్గాలు ఉన్నప్పటికీ కేవలం ఒక సీటు ఇచ్చి లంబాడాలకు ప్రాధాన్యత తగ్గించారని, అయినా కూడ కాంగ్రెస్ పార్టీ మీద అభిమానంతో జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు కొత్తగూడెంలో సిపిఐ అభ్యర్థి విజయానికి కృషి చేశామన్నారు. రాష్ట్ర నామినెట్ పదవుల్లో కూడ గిరిజన లంబాడాలకు అన్యాయం జరిగిందని, ఉమ్మడి జిల్లా నుండి ఒక్క పదవి కూడ లంబాడాలకు ఇవ్వలేదని, త్వరలో ప్రకటించనున్న జిల్లా గ్రంధాలయ చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం, అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎదిరించి అనేక ఉద్యమాలు, కార్యక్రమాలు చేసి అనేక తప్పుడు కేసులు ఎదుర్కొని కూడ గిరిజన సామాజిక వర్గాన్ని ఏకం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ పరిరక్షణ కమిటీ ద్వారా నియోజకవర్గాల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేసిన, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్ నాయక్ కు ఇవ్వాలన్నారు. జిల్లాలో కీలకమైన గ్రంథాలయ చైర్మన్ పోస్టును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, అభ్యుదయ వాది లాల్ సింగ్ నాయక్ కు ఇవ్వడం ద్వార లంబాడాలకు కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత గౌరవం ఇచ్చినట్టు ఉంటుందని వారు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లో లంబాడా సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని, రాష్ట్ర నామినేటెడ్ కమిటీ పదవుల భర్తీలోనూ ఇదే తీరు కనిపించిందని వారు ఆరోపించారు. దీంతో చాలా మంది లంబాడా సామాజిక వర్గ నాయకులు, కార్యకర్తలు అసంతృప్తికి లోనవుతున్నారని, రాబోయే రోజుల్లో భర్తీ చేయనున్న జిల్లా గ్రంధాలయ చైర్మన్ పదవితో పాటుగా డైరెక్టర్ పదవుల్లో లంబాడా, గిరిజన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు.

# లయన్ రీజియన్ మీట్‌లో తొర్రూరు టీచర్స్ క్లబ్ అవార్డుల పంట



**తొలి సమయం తొర్రూరు ఫిబ్రవరి 27**

లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ సేవా కార్యక్రమాల్లో రీజియన్ మీట్ లో అత్యధిక అవార్డులు సాధించి అందరి మన్ననలు పొంది తమకు సాటి లేరని చాటి చెప్పారు. జిల్లా లో మొత్తం తొమ్మిది క్లబ్బులు ఈ రీజన్ మీట్ లో పాల్గొనగా అత్యధికంగా పదిహేడు అవార్డులు పొంది ముందు వరుసలో నిలిచినట్లు టీచర్స్ క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా రీజియన్ మీట్ లో నిర్వహించిన బ్యానర్ ప్రజెంటేషన్ లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అందరినీ ఆలోచింపజేసే విధంగా ప్రయాగరాజ్ మరియు శివరాత్రి పర్వదినాలను పురస్కరించుకొని ఇచ్చిన బ్యానర్ ప్రెజెంటేషన్ శివుడు, సాధువులు,ఋషులు, మునులు, లక్ష్మీ నరసింహ స్వామి, వినాయకుడు వంటి వేషధారణ లో పాల్గొని సబికులందరినీ అలరింపజేసారు. ఇందులో క్లబ్ ప్రెసిడెంట్ చింతల సురేష్ శంకరుడి గెటప్ లో , మరియు పూర్వ అధ్యక్షులు రాయి పెల్లి యాకయ్య ఋషి వేషధారణలో ప్రేక్షకుల మన్ననలు పొంది ఔరా అనిపించి ఆకట్టుకున్నారు. లక్ష్మీ నరసింహ స్వామి గెటప్ లో క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎద్దు వెంకన్న, వినాయకుడి వేషధారణలో క్లబ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీనివాస్ నటించగా మిగతా టీచర్స్ క్లబ్ సభ్యులు సాధువులుగా పాల్గొన్నారు గత ఏడు నెలలుగా టీచర్స్ క్లబ్ నిర్వహించినటువంటి వివిధ రకాల సేవా కార్యక్రమాల ద్వారా ఉత్తమ క్లబ్ అవార్డు, వివిధ సందర్భాలలో నిర్వహించిన ఆరోగ్య శిబిరాలకు ఉత్తమ మెడికల్ క్యాంప్ అవార్డు, అవసరార్థులు, అణార్థులు ఎక్కడుంటే అక్కడ టీచర్స్ క్లబ్ ఉంటుందని మొన్న ప్రకృతి ప్రళయానికి దిక్కుతోచని స్థితిలో ఉన్న పురుషోత్తమాయగూడెం వాసులకు టీచర్స్ క్లబ్ స్పందించి అంధించిన సేవలకు గాను ఫ్లడ్ రిలీఫ్ అవార్డు, వివిధ సందర్భాలలో మానవీయ కోణంలో ఎంతోమందికి బాసటగా నిలిచి భరోసా కల్పించినందుకు హూమానిటీ సర్వీస్ అవార్డు, వివిధ రకాల రుగ్మతలపై అవగాహన కల్పించినందుకు అవేర్నెస్ ప్రోగ్రాం అవార్డు, క్లబ్ టీచర్స్ క్లబ్ కాబట్టి బడుగు బలహీన వర్గాలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తూ ఎన్నో పాఠశాలల్లో పిల్లలకు అవసరమైనటువంటి వస్తు సామాగ్రి కావచ్చు అదేవిధంగా ప్రత్యేకంగా విద్యార్థులందరికీ కూడా పరీక్ష ప్యాడ్ లు, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు,జామెంట్రీ బాక్సులు వంటివి అందజేసినందుకు గాను సర్వీస్ టు స్కూల్స్ అవార్డు, అదేవిధంగా ప్రకృతిని కాపాడుతూనే మానవాళి మనగడ సాధ్యమని సమాజంలో అందరిని అందరిని మమేకం చేస్తూ నిర్వహించినటువంటి మొక్కలు నాటడం పెంచడం దిగ్విజయంగా చేసినందుకు ట్రీ ప్లాంటేషన్ అవార్డు, ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలందరికీ ప్రత్యేకంగా 10వ తరగతి విద్యార్థులందరికీ ఆల్ ఇన్ వన్ పంపిణీ మరియు ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేసినందుకుగాను స్టడీ మెటీరియల్ అవార్డు, అన్ని రకాల క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ నిర్వహించిన క్లబ్ గా క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ అవార్డు, డయాబెటిక్ పై అవగాహన కల్పిస్తూ డయాబెటిక్ క్యాంప్ చైర్మన్ పూర్వాధ్యక్షులు రాయిపల్లి యాకయ్య ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తూ నిర్విఘ్నంగా నిర్విరామంగా 40 రోజులపాటు డయాబెటిక్ క్యాంపులు నిర్వహించినందుకు గాను అవేర్నెస్ టు డయాబెటిక్ అవార్డు, అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నము రామచంద్రా అనేటువంటి ఆకలితో అలమటిచ్చే అవసరార్థులకు రిలీఫ్ చైర్మన్ ఆధ్వర్యంలో తోట రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అందరు రిలీఫ్ కార్యక్రమాల గాను సర్వీస్ టు అందరు రిలీఫ్ అవార్డు ఈ కార్యక్రమాలన్నీ తన భుజస్కందాలపై వేసుకొని అన్ని రకాల క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ సర్వీస్ టు స్కూల్స్ లైన్స్ మిత్రులందరికీ కోఆర్డినేట్ చేస్తూ క్లబ్బును దిగ్విజయంగా ముందుకు నడిపిస్తున్నటువంటి ప్రెసిడెంట్ చింతల సురేష్ గారిని అవుట్ స్టాండింగ్ ప్రెసిడెంట్ గా, ప్రధాన కార్యదర్శిని వెలిదే సురేష్ కుమార్ ని అవుట్ స్టాండింగ్ సెక్రటరీగా, కోశాధికారి ఎద్దు వెంకన్న నీ అవుట్ స్టాండింగ్ ట్రెజరర్ గా, మరియు రీజియన్ లోనే అత్యధిక సేవా కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ సేవలందిస్తున్నందుకు గాను టీచర్స్ క్లబ్ ని ఉత్తమ క్లబ్ గా అవార్డులతో అదే విధంగా మానవసేవయే మాధవసేవ అని నమ్ముతూ ఆపదలో ఉన్న వారిని రక్షించడమే ధ్యేయంగా వృత్తి టీచర్ అయినప్పటికీ ప్రవృత్తి సేవే పరమాధిగా పనిచేస్తున్న పూర్వ అధ్యక్షులు రాయిపల్లి యాకయ్య గారు పాఠశాల నుండి వస్తుంటే యాక్సిడెంట్లో తల పగిలి రోడ్డుపై రక్తం పారుతున్న, వందల మంది ఉన్నప్పటికీ, చూస్తూ ఉండలేక సామాజిక స్పృహతో,ధైర్యంతో ముందుకెళ్లి ఒక నిండు ప్రాణాన్ని రక్షించినందుకు గాను లయన్స్ క్లబ్ ఆఫ్ టీచర్స్ పూర్వ అధ్యక్షులు రాయపెల్లి యాకయ్య గారిని ఉత్తమ సేవకుడి అవార్డుతో అదే విధంగాటీచర్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో విరివిగా పాల్గొంటూ అన్ని రకాల కార్యక్రమాల్లో పాల్గొన్నందుకుగాను తోట రమేష్ గారిని కమిటెడ్ లయన్ గా గుర్తించి అవార్డుతో సత్కరించడం జరిగింది. ఈ విధంగా క్లబ్బు వివిధ రంగాలలో సేవలు అందించినందుకు గాను మొత్తం పదిహేడు అవార్డులతో రీజియన్ లోనే ప్రథమ స్థానం లో నిలిచినందున రీజియన్ చైర్మన్ రామ సహాయం వెంకట్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులన్నీ అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ టీచర్స్ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్ , కోశాధికారి ఎద్దు వెంకన్న మరియు పూర్వ అధ్యక్షులు రాయిపల్లి యాకయ్య, క్లబ్ ప్రతినిధులు తోట రమేష్, ఇల్లెందుల శ్రీనివాస్, రామయ్య మరియు సభ్యులందరి సహకారంతో పూర్వ గవర్నర్లు పూర్వ గవర్నర్లు డాక్టర్ రాజేందర్ రెడ్డి లక్ష్మీ నరసింహారావు మరియు పూర్వ రీజియన్ చైర్మన్ శారద మేడం, వెంకన్న , జోన్ చైర్మన్ రేగూరి శ్రీదేవి సూచనలు సలహాలు సహకారాలతో ఇన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించామని రాబోయే కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఇదే స్ఫూర్తిని అందరు కూడా కనబరచాలని మా యొక్క సేవలను గుర్తించి అవార్డ్స్ ఇచ్చినందుకుగాను రీజియన్ చైర్మన్ రామసహాయం వెంకటరెడ్డి దంపతులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ప్రపంచ ప్రఖ్యాత మిమిక్రీ ఆర్టిస్ట్ శ్రీనివాస్ పాల్గొన్నారు

# మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి పూజా కార్యక్రమాలు

**తొర్రూరు తొలి సమయం ఫిబ్రవరి 27**

తొర్రూరు పాటిమీద పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి పూజలో భాగంగా ఉదయము 5గంటల నుండి స్వామివారి సుప్రభాత సేవ ఆలయ మూర్తులకు అభిషేకం మరియు ఆ యొక్క మహా శివునికి రుద్రాభిషేకం బిల్వార్చన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి సహస్ర నామార్చన సరస్వతి దేవి పూజ మహా నివేదన మంత్రపుష్ప తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలతో అలాగే సాయంత్రం 6 గంటల నుండి స్వామివారి కల్యాణ మహోత్సవం లో భాగంగా గణాధిపతి పూజ పుణ్యాహవాచనం అంకురారోపణము బ్రహ్మకలశస్థాపన మాత శ్రీ గోవిందమాంబ దేవి శ్రీ జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణ మహోత్సవము అంగరంగ మహా వైభవోపేతంగా జరిగినది అనంతరము రాత్రి 12 గంటలకు ఆ యొక్క మహా శివునికి లింగోద్భవ కాలంలో రుద్ర నమక చమక పారాయణలతో రుద్రాభిషేకం జరిగినది ఇత్యాది కార్యక్రమాలకు ప్రధాన ఆధ్వర్యులు లలితాంబికా వేద విద్యాలయం కంటాయపాలెం ప్రధానోపాధ్యాయులు బ్రహ్మశ్రీ ఇటికేల విశ్వప్రకాశాచార్యులు వారి శిష్య బృందం మరియు ఆలయ అర్చకులు రామగిరి విక్రమ్ శర్మ రాగి భాస్కరాచార్యులు నిర్వహించారు ఈ కార్యక్రమానికి మూలవిరాట్ స్వామివారికి అమ్మ వారికి పట్టు వస్త్రాలు రాగి శ్రీనివాసా చారి శ్రీదేవి దంపతులు సమర్పించినారు. గణపతి సరస్వతి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు అలుగోజు చంద్రశేఖర ఆచారి హేమలత దంపతులు ఉత్సవ మూర్తులకి పట్టు వస్త్రాలు ఇటికేల రాధాకృష్ణమాచార్యులు మమతా దంపతులు సమర్పించినారు.అమ్మవారికి పుస్తె మట్టెలు బోగోజు సదానంద చారి జయరేక మారోజు బిక్షమాచారి కనకమ్మ ఇటికేల రాధాకృష్ణమాచార్యులు మమతా దంపతులు సమర్పించినారు. ఈ కార్యక్రమంలో మాత శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి



వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ శాశ్వత నిధి కమిటీ అధ్యక్షులు కల్లూరి నాగేంద్రా చారి ప్రధాన కార్యదర్శి తంగేళ్లపల్లి పూర్ణాచారి కోశాధికారి అలుగోజు చంద్రశేఖరాచారి ఉపాధ్యక్షులు బోగోజు సదానందచారి పబ్బోజు వెంకటాచారి సహాయ కార్యదర్శులు అబ్బనపురి పూర్ణాచారి రాగి శ్రీనివాసా చారి గజ్జల వెంకటేశ్వర్లు మరియు ఆలయమహిళా ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఇటిక్కేల విజయలక్ష్మి సిరికొండ సరస్వతి కల్లూరి కళావతి నిర్మాణ కమిటీ సభ్యులు దాతలు మహిళా కమిటీ సభ్యులు మరియు అల్లోజు ఉప్పలాచారి పబ్బోజు కళాధరాచారి అల్లోజు సత్యనారాయణ చారి సల్వోజు దేవేంద్ర చారి కాసోజు శ్రీనివాసాచారి రాగి సోమేశ్వరా చారి చిట్టి మల్ల కిష్టయ్య బోల్లోజు నాగేంద్రా చారి పూసాల భాస్కరాచారి ముత్తోజు కోటేశ్వరా చారి మారోజు కొండయ్య చారి అక్కెర సుధాకరాచారి గజ్జల ఉపేంద్రా చారిమరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మొదటి ప్రాధాన్యత ఓట్ల తోనే పులి సరోత్తం రెడ్డి గెలుపు ఖాయం

## గూగులోతు స్వరూప బీజేపీ రాష్ట నాయకురాలు

**తొలిసమయం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ ప్రతినిధి ఫిబ్రవరి 27**



టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ బలపరిచిన పులి సరోత్తం రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓట్ల తోనే విజయం సాధించడం ఖాయం అని ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర నాయకురాలు కొత్తగూడ మండల ఎమ్మెల్సీ ఇన్చార్జ్ గూగులోతు స్వరూప అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు కొరకు కొట్లాడిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని అందుకుగాను ఉపాధ్యాయులు అందరూ భారతీయ జనతా పార్టీకి అండగా నిలవడానికి సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తంచేశారు కావున ఉపాధ్యాయులు అందరూ విజ్ఞతతో ఆలోచించి పులి సర్వోత్తమ్ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా ఓటర్లకు ఓటరు స్లిప్పులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాదగిరి మురళి, జిల్లా నాయకులు వాసం సారయ్య, వాసం మునిందర్, గుగులోతు స్వామి నాయక్, ప్రధాన కార్యదర్శిలు తొటకూరి మధు, బోనాల ప్రవీణ్ చారి, వజ్జ రవి, కొట్టే శ్రీనివాస్, జాడి అశోక్, మామిడి యకయ్య, పెనక రామయ్య, బూర్క సారంగపాణి, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# శివపార్వతుల కళ్యాణ మహోత్సవం




**తొలి సమయంలో తొర్రూరు ఫిబ్రవరి 27**

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం వెలికట్ట గ్రామంలో కడు కమనీయం కడు కమనీయంగా కళ్యాణ మహోత్సవంలో జరిగింది కళ్యాణ మహోత్సవంలో పాదప్రక్షాళన మధుపర్కం జిలకర బెల్లం మాంగల్య ధారణ ముత్యాల తలంబ్రాలు శివ పంచాక్షరి నామాలతో అశేష జనవాహిని మధ్య స్వామివారి కళ్యాణం వైభోగంగా స్థానిక పురోహితులు ఆలయ అర్చకులు మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఓలేటి లక్ష్మణాచార్యులు మరియు కిరణ్ రాజు దామోదర్ రావు కుమార్ రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**తొలి సమయం మహబూబాబాద్**
**జిల్లా కొత్తగూడ ప్రతినిధి ఏజాజ్ అలీ ఫిబ్రవరి 27**



తాటి చెట్టు పై నుంచి జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన కొత్తగూడ మండలంలోని పోగుల్ల పల్లిగ్రామంలో బుధవారం రోజున చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల అనగా ఫిబ్రవరి 17వ తేదీన ఆదివారం రోజున పొగుల్లపల్లి గ్రామానికి చెందిన పిట్టల రాములు (67) తాటి కమ్మల కోసం సమీపంలోని తాటిచెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు జారడంతో రాములు తాట చెట్టు పైనుంచి కిందపడితీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు క్షతగాత్రు డిని చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎం జిఎంకుతరలించారు. చికిత్సఅందిస్తుండగా రాములు బుధవారం, రోజునమృతిచెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు. నిరుపేద అయినటువంటి మృతుడు రాములు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పులి పురుషోత్తం రెడ్డి ఎమ్మెల్సీ గెలుపు ఖాయం

## ధీమా వ్యక్తం చేసిన బిజెపి నాయకులు

**తొలి సమయం ఫిబ్రవరి 27**



ఈరోజు జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గెలవడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు ఈరోజు పెద్దవంగర మండల అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్ ఆద్వర్యంలో పెద్దవంగర మండలం లో ని గ్రామాలలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము గౌడ్ ఎమ్మెల్సీ ఎన్నికల మండల కన్వీనర్,కట్టొజ్ భాస్కర్ కౌన్సిల్ మెబార్ సాయిని జాన్సీ మాజీ ఎంపీటీసీ %ఎస% రహీమ్ ,మండల ప్రధాన కార్యదర్శి ముద్దబోయిన రాము బీజేవైఎం మండల అధ్యక్షులు మెరుగు సందీప్ బూత్ అధ్యక్షులు బైనా కిరణ్ కోట కుమార్ రాపోలు అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

# దాసరి గౌరమ్మ కుటుంబాన్ని పరామర్శించిన డోర్నకల్ శాసనసభ్యుడు రామచంద్రనాయక్



**తొలి సమయం దంతాలపల్లి ఫిబ్రవరి 27**

దంతాలపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దాసరి రామ్మూర్తి, కృష్ణయ్య కార్ల మాతృమూర్తి దాసరి గౌరమ్మ మరణించినది. వారి కుటుంబాన్ని ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యుడు డాక్టర్ రామచంద్ర నాయక్ దంపతులు పరామర్శించారు. వారిని ఓదార్చి మనోధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న పొన్నేటి బాలాజీ రవి వీరన్న కృష్ణయ్య నెహ్రూ వెంకటేశ్వర్లు యూత్ నాయకులు సంపత్ సందీప్ యువరాజ్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లు శ్రీనివాస్ రెడ్డి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల్లో మృత్యువాత పడితే ఆ లోటు తీర్చలేనిది

**తపాలా శాఖ పర్యవేక్షకులు వరంగల్ డివిజన్ రవికుమార్**

**మృతురాలి కుటుంబానికి పది లక్షల ప్రమాద బీమా పాలసీ చెక్కును అందజేసిన తపాలా శాఖ**



**తొలిసమయం మహబూబాబాద్**
**జిల్లా కొత్తగూడ ప్రతినిధి ఏజాజ్ అలీ ఫిబ్రవరి 27**
తపాలా శాఖ అనుబంధ సంస్థ ఇండియ పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ గ్రూప్ యాక్సిడెంట్ కార్డు పాలసీ కింద ప్రమాద బీమా పరిహారం రూ. 10 లక్షల చెక్కును వరంగల్ పోస్టల్ సూపర్డెంట్ రవికుమార్ గురువారం రోజున బాధిత కుటుంబానికి అందజేశారు. కొత్తగూడ మండలంలోని పోగుళ్లపల్లి, గ్రామానికి చెందిన బానోత్ తారమ్మ ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో మరణించారు. తారమ్మ ఇదివరకు పోగుళ్లపల్లి,లోని తపాలాబ్రాంచ్, కార్యాలయంలో తపాలా శాఖ తరపున టాటా గ్రూప్ యాక్సిడెంటల్ గ్యాంగ్ పాలసీ, రూ,399 రూపాయల ప్రీమియం తోటి పాలసీ ద్వారా 10 లక్షల ప్రమాద బీమా పాలసీ చేసి ఉన్నారు. ఈ పాలసీకి నామిని అయిన పాలసీదారుని భర్తకు బానోత్ సారంగం కు 10 లక్షల ప్రమాద బీమా చెక్కును తపాలా శాఖ పర్యవేక్షకులు వరంగల్ డివిజన్ రవికుమార్ చేతుల మీదుగా గురువారం రోజున అందజేయడం జరిగింది.అనంతరం రవికుమార్ మాట్లాడుతూ ప్రమాదాల్లో మృత్యువాత పడితే ఆ లోటు తీర్చలేనిది అని అన్నారు. ఆ కుటుంబాల వేదన వర్ణనాతితమని కాబట్టి, 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వయస్సు గల వారికి మాత్రమే ప్రమాద బీమా చేసుకొని అవకాశం కలదు, ఆయా సంస్థలు నిర్ణయించిన, 10 లక్షల ప్రమాద బీమా పాలసీ కొరకు కట్టవలసిన ప్రీమియం లు 520, 555,549,559,557, గాను 15 లక్షల ప్రమాద బీమా కొరకు కట్టవలసిన ప్రీమియములు,755,749,799, రూపాయలు చెల్లించి, ప్రతి ఒక్కరు, ప్రమాద బీమా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ తరపున సుచందర్, తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు నర్సంపేట డి సంపత్ కుమార్ బ్రాంచ్ మేనేజర్ పి సునీత అసిస్టెంట్ మేనేజర్ మహబూబాద్ మరియు సబ్ పోస్ట్ మాస్టర్ రమేష్, వీరభద్రయ్య, అశోక్, మేల్ వర్సెస్ నర్సంపేట సబ్ డివిజన్ మరియు దుర్గం సిరీస్ కుమార్,వీరన్న, లక్ష్మీనారాయణ, బిపిఎం పూజిత, సునీల్, ప్రభాస్, నాగరాజు, బిపిఎంలు కొత్తగూడ ఉపతపాల కార్యాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల( మణుగూరు) వార్డెన్

# కుంజ మహాలక్ష్మిని సస్పెండ్ చేయాలి

**- ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ బిబి డిమాండ్. - తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లెం కోటి**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 26**
ఏజన్సీ ప్రాంతంలోనీ గిరిజన సంక్షేమ శాఖ పర్యవేక్షణలో ఉన్న హాస్టల్ వార్డెన్ ల తీరు, నిర్లక్ష్యం పిల్లల ఉజ్వల భవిషత్ కు ఆటంకంగా మారిపోతుందని ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుందెబ్బ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లెం కోటి వాపోయారు. ఇందుకు నిదర్శనంగా భద్రాచలం, ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల హాస్టల్( మణుగూరు) లో వార్డెన్ కుంజ మహాలక్ష్మి చర్యలు అద్దం పడుతున్నాయని అన్నారు.

హాస్టల్ లో ఉంటున్న పిల్లల పర్యవేక్షణను చూడాల్సిన వార్డెన్ తన విధులను మర్చిపోయి ఇష్టను రీతిలో వ్యవహరిస్తూన్నారని, పిల్లల యోగక్షేమాలపై పైఅధికారులకు తెలపల్సిన రిపోర్టులను కూడా వారి సొంత నిర్ణయాలతో పంపిస్తున్నారని దీంతో జ్వరం, జలుబు, దగ్గు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడేవారికి ఇమె చర్యలు మానసిక ఆందోళనను కలిగిస్తుందని పేర్కొన్నారు.

వార్డెన్ లు హాస్టల్ క్వార్టర్స్ లో ఉంటూ పిల్లల పర్యవేక్షణ చెయ్యాలనీ ఐటీడీఏ అధికారులు చూసిస్తున్న ఆమె పిల్లలకు సక్రమంగా అందుబాటులో ఉండడం లేదని ఇందుకు ఆమె ఇంటి నుండి రావడమే కారణమన్నారు.క్రింది స్థాయి తరగతుల విద్యార్థులతో వ్యక్తిగత పనులు చెపిస్తున్నారని, హాస్టల్ లో మరుగు దొడ్లు అసౌకరంగా ఉన్న, పిల్లల రూం లలోనీ ఫ్యాన్ లు సరిగా తిరగకున్న పట్టించుకోవడం లేదని అన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం అందాల్సిన పోషక విలువలతో కూడిన ఆహారం అందడం లేదని దీంతో బోర్డు



ఎగ్జామ్స్ రాయాల్సిన పిల్లలు, స్పోర్ట్స్ ఈవెంట్స్ కు పటిస్పెట్ అవుతున్న పిల్లలు నిరసించి పోతున్నారని మూలంగా పిల్లలు మెరుగైన ఫలితాలు అందుకోలేకపోతున్నారని , మానసిక వేదనకు గురి అవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఇట్టి విషయంపై ఏ.టీ.డబ్ల్యూ.ఓ భద్రాచలం డి.టీ.డబ్ల్యూ.ఓ భద్రాచలం,ఐటీడీఏ పీవో,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విధ్య శాఖ అధికారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ దృష్టి సారించి ఆదివాసీ హక్కుల పోరాట సమితి ( తుడుందెబ్బ) రాష్ట్ర కమిటీ డిమాండ్ మేరకు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల (మణుగూరు) హాస్టల్ వార్డెన్ ను విధుల నుండి సస్పెండ్ చేయాలని కోరుతున్నాము.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

**నేలచూపులు చూస్తున్న కొనుగోలుదారులు**

**ధరల పెరుగుదలతో సామాన్యులకు అందుబాటులో లేని గోల్డ్**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి27:** బంగారం ప్రియులకు స్వల్ప ఊరట లభించింది. ఫిబ్రవరి నెల ప్రారంభం నుంచి భారీగా పెరిగాయి. అంతర్జాతీయంగా బంగారం ధరల్లో వృద్ధి చెందటం, ఆర్థిక సంక్షోభం, డాలర్ మారకంలో వచ్చిన మార్పులు లాంటి కారణాలు ఈ ధరల పెరుగుదలకు కారణమయ్యాయి. ఇక ఇప్పుడు గత రెండు రోజులుగా గోల్డ్ రేట్స్.. నేలచూపులు చూస్తున్నాయి. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారంపై రూ. 280 మేరకు తగ్గగా.. 22 క్యారెట్ల బంగారం రూ. 260 మేరకు తగ్గింది. అటు వెండి ధరలు కూడా బంగారం బాట పట్టాయి. రెండు రోజుల్లో సుమారు రూ. 3100 మేరకు తగ్గింది. అయితే ధరలు పెరిగినప్పుడు ఉన్న దూకుడు తగ్గుదలలో మాత్రం కానరావడం లేదు. దీంతో సామాన్య ప్రజలు బంగారం వైపు చూడడం మానేశారు. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 87,810 ఉండగా.. 22 క్యారెట్ల తులం బంగారం రూ. 80,490గా ఉంది. అలాగే విజయవాడలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం రూ. 87,810 ఉండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 80,490 వద్ద కొనసాగుతోంది. వెండి ధరల విషయాని కొస్తే.. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో కేజీ వెండి ధర రూ. 1,05,900గా ఉంది. చెన్నైలో కూడా ఇదే రేటు కొనసాగుతోంది. అటు ముంబై, ఢిల్లీ, కోల్‌కతాలో కిలో వెండి రూ. 97,900గా ఉంది.పేద, సామాన్యులకు బంగారం ధరలు అందుబాటులో లేకుండా పోవడంతో పసిడికి డిమాండ్ పడిపోతోంది. దీంతో దిగుమతులు సగానికి తగ్గనున్నాయని రిపోర్టులు వస్తోన్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో బంగారం దిగుమతులు 15 టన్నులకు పరిమితం కానుందని రాయిటర్స్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. ఏడాది క్రితం నాటి దిగుమతులతో పోల్చితే 85 శాతం క్షీణించి.. 20 ఏళ్ల నాటి కనిష్ట స్థాయికి పడిపోవచ్చని అంచనా వేసింది. ఈ ఏడాది జనవరిలోని 30-35 టన్నుల దిగుమతులతో పోల్చితే దాదాపుగా సగానికి క్షీణించొచ్చని విశ్లేషించింది. అంతర్జాతీయ బులియన్ మార్కెట్‌లో సోమవారం ఔన్స్ ధర రికార్డ్ స్థాయిలో 2,956 డాలర్లకు ఎగిసింది. అధిక ధరల కారణంగా డిమాండ్ భారీగా తగ్గింది. అమెరికా వాణిజ్య సుంకాల దాడికి తోడు ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, భౌగోళిక ఆందోళనలు బంగారం ధరలకు ఆజ్యం పోస్తున్నాయి. వీటికి తోడు డాలర్‌తో రూపాయి మారకం విలువ భారీగా క్షీణించి పసిడి ధరలను ఎగిసిపడేలా చేస్తోన్నాయి. 2025 జనవరిలో బంగారం దిగుమతులు 30-35 టన్నులకు పడిపోయి.. ఆరు నెలల కనిష్ట స్థాయి వద్ద నమోద య్యాయని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత నెలలో డిమాండ్ మరింత సన్నగిల్లిందని మార్కెట్ నిపుణులు పేర్కొన్నారు. దేశీయంగా డిమాండ్ తక్కువగా ఉండటం, రికార్డు స్థాయిలో పెరిగిన ధరల కారణంగా ఈ నెలలో బంగారం దిగుమతులు 50 శాతం తగ్గొచ్చన్నారు. దేశంలో వివాహాల సీజన్ కొనసాగు తున్నప్పటికీ డిమాండ్ తక్కువగానే ఉందన్నారు. ధరలు పెరగక ముందు కొన్ని బ్యాంక్‌లు దిగుమతి చేసుకున్న బంగారాన్ని తిరిగి అమెరికాకు పంపిస్తున్నాయన్నారు. దీంతో అధిక రాబడులను పొందుతున్నా యన్నారు. భారత్‌లోని ఆభరణాల తయారీదారుల కోసం టోకుగా ఒక్క ఔన్స్‌పై 23 డాలర్ల తగ్గింపును అందిస్తోన్నాయన్నారు. గతేడాది దీర్ఘకాలంగా అస్థిరంగా ఉన్న ధరలు.. నవంబర్‌లో అకస్మాత్తుగా తగ్గినప్పటికీ.. తిరిగి ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత బంగారం ధరలకు రెక్కలు వచ్చాయి. ట్రంప్‌తో ప్రపంచ దేశాల్లో అనిశ్చిత్తి నెలకొనడంతో సురక్షిత పెట్టుబడి కోసం బంగారంపై సెంట్రల్ బ్యాంక్‌లు, బులియన్ వర్తకులు పెట్టుబడులు పెంచారు. దీంతో రెండు, మూడు నెలల్లోనే బంగారం ధరలు 14 శాతం మేర పెరిగాయి. దేశీయంగా బుధవారం 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.270 తగ్గి రూ.87,970 వద్ద నమోదయ్యింది. 22 క్యారెట్ల ధర రూ.250 తగ్గి రూ.80,650 వద్ద ముగిసింది. వచ్చే నెలలో 10 గ్రాముల ధర రూ.87,300 నుంచి 89,000 వరకు చేరొచ్చని కూడా భావిస్తున్నారు.

# నేడు ఏపి కేబినేట్ భేటీ

**బడ్జెట్‌కు లాంఛనంగా ఆమోదం**

**అమరావతి,ఫిబ్రవరి27:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో 2025-26వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ ను చంద్రబాబు సర్కార్ ప్రవేశ పెట్టనుంది. ఎన్నికలు ముగిసిన తర్వాత పూర్తి స్థాయిలో ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టనుంది. ఇందులో భాగంగా శుక్రవారం జరిగే కేబినేట్ సమావేశం బడ్జెట్‌కు లాంఛనంగా ఆమోదం తెలుపనుంది. ఈ మేరకు ఉదయం 9 గంటలకు ఏపీ కేబినేట్ సమావేశం జరగనుంది. ఈ మంత్రి మండలి సమావేశంలో దీనికి ఆమోదం తెలువుతుంది. ఆ తర్వాత ఉదయం 10 గంటలకు శాసన సభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. వ్యవసాయ బడ్జెట్‌ను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రవేశ పెట్టనున్నారు. కౌన్సిల్ లో మంత్రి కొల్లు రవీంద్ర బడ్జెట్ ను ప్రవేశ పెట్టనుండగా.. వ్యవసాయ బ్జడెట్ ను మంత్రి పొంగూరు నారాయణ ప్రవేశ పెట్టనున్నారు.

## కొమరవోలు గ్రామస్థులతో బాలయ్య దురుసు ప్రవర్తన

**విజయవాడ,ఫిబ్రవరి27:** కృష్ణా జిల్లాలోని తన స్వగ్రామం నిమ్మకూరులో సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా కొమరవోలు గ్రామస్థులు బాలకృష్ణతో ఫొటోలు దిగేందుకు ఎగబడగా.. వారిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలోనే ' మా గ్రామాన్ని పట్టించుకోరా' అని ఆ గ్రామస్తులు ప్రశ్నించగా.. దీనిపై బాలకృష్ణ మాట్లాడుతూ.. పట్టించుకోను.. ఫొటోలు దిగారుగా.. ఇక వెళ్ళండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొమరవోలు గ్రామమా అదెక్కడ అని వ్యంగంగా మాట్లాడారు. కొమరవోలు గ్రామానికి ఈ జన్మలో రాను. వాళ్లు లింగాయత్తులు.. వాళ్లను పట్టించుకోవాల్సిన అవసరం లేదు అని వ్యంగాస్త్రాలు సందించారు. అయితే, బాలకృష్ణ మాతృమూర్తి బసవతారకం స్వగ్రామం కొమరవోలు గ్రామమే. తన కన్నతల్లి స్వగ్రామస్తులపైనే బాలకృష్ణ మండిపడడం హాట్ టాపిక్ అయింది. బాలకృష్ణ తీరుపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భవన నిర్మాణాలకు మార్గదర్శకాలు జారీ

**అమరావతి,ఫిబ్రవరి27:** రాష్ట్రంలో అనధికార, అక్రమ నిర్మాణాలకు సంబంధించి పురపాలకశాఖ మార్గదర్శకాలను విడుదల చేసింది. అన్ని రాష్ట్రాలకు ఇటీవల సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలతో తాజా మార్గదర్శ కాలు జారీ అయ్యాయి. ఈమేరకు పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్‌పై భవన యజమానుల వద్ద అండర్ టేకింగ్ తీసుకోవాల్సి ఉంటుంది. ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఉంటేనే భవనాల్లోకి వచ్చేలా చూడాలి. నిర్మాణం పూర్తయ్యే వరకు ప్లాన్ ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలి. ఎప్పటికప్పుడు అధికారులు బిల్డింగ్ ప్లాన్, నిర్మాణాన్ని తనిఖీ చేయాలి. డీవియేషన్ సరిచేసే వరకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇవ్వొద్దు. డీవియేషన్ ఉన్న నిర్మాణాలకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇస్తే చర్యలు తప్పవు. నివాసయోగ్య ధ్రువపత్రం ఇస్తేనే తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలి. అక్రమ నిర్మాణాలకు ట్రేడ్, బిజినెస్ లైసెన్స్‌లు జారీ చేయొద్దన స్పష్టం చేశారు. జోనల్ ప్లాన్‌లోనూ డీవియోషన్ లేకుండా నిర్మాణాలు ఉండేలా చూడాలి.నివాసయోగ్య పత్రం చూశాకే బ్యాంకులు నిర్మాణాలపై రుణాలు ఇవ్వాలని నిర్దేశించారు.

## ఓబులవారిపల్లె పీఎస్‌కు పోసాని తరలింపు

**అక్కడే వైద్య పరీక్షలు చేసిన ప్రభుత్వ వైద్యుడు**

**మదనపల్లె,ఫిబ్రవరి27:** వైకాపా (జాఖీఅఖ) నేత, సినీనటుడు పోసాని కృష్ణమురళి ని పోలీసులు అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పీఎస్‌కు తీసు కొచ్చారు. హైదరాబాద్‌లోని రాయదుర్గంలో మైహోమ్ భూజాలో అదుపు లోకి తీసుకున్న తర్వాత నేరుగా ఇక్కడికి తీసుకొచ్చారు. పోలీస్‌స్టేషన్‌లోనే ప్రభుత్వ వైద్యుడు గురుమహేశ్ ఆధ్వర్యంలో పోసానికి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆయన స్టేట్‌మెంట్‌ను రైల్వేకోడూరు సీఐ వెంకటేశ్వర్లు నమోదు చేశారు. పోసాని కృష్ణమురళినిరైల్వేకోడూరు కోర్టులో హాజరు పరిచే అవకాశముంది. సినీ పరిశ్రమలో వర్గవిభేదాలు తలెత్తేలా, ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై పోసాని అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ జనసేన నేత జోగినేని మణి రెండు రోజుల క్రితం ఇచ్చిన ఫిర్యాదుపై ఓబులవారి పల్లె పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. వర్గాల మధ్య విభేదాలు రెచ్చగొట్టడం, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం, వ్యవస్థీకృత నేరానికి పాల్పడడం వంటి అభియోగాలపై బీఎన్‌ఎస్‌లోని 196, 353(2), 111 రెడ్‌విత్ 3(5) సెక్షన్ల కేసు నమోదైంది. దీనిలోనే పోలీసులు పోసానిని అరెస్టు చేశారు. వైకాపా హయాంలో నాటి ప్రభుత్వ పెద్దల అండదండలు, ఆదేశాలతో చంద్రబాబు, పవన్‌కల్యాణ్, నారా లోకేశ్ సహా నాటి ప్రతిపక్షంలోని ముఖ్యులు, వారి కుటుంబాల్లోని మహిళలపై అసభ్య పదజాలం, బూతులతో పోసాని కృష్ణమురళి పేట్రేగిపోయారు.

## పోసాని అరెస్ట్ నిరంకుశ విధానం

**తీవ్రంగా ఖండించిన వైకాపా అధినేత జగన్**

**అమరావతి,ఫిబ్రవరి27:** సినీ నటుడు పోసాని కృష్ణమురళి అరెస్టును వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఖండించారు. ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన నిరంకుశంగా సాగుతోందని మండిపడ్డారు. అరెస్ట్ నేపథ్యంలో పోసాని భార్య కుసుమలతను జగన్ ఫోన్‌లో పరామర్శించారు. అరెస్ట్ విషయంలో పోసానికి వైసీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జరుగుతున్న వ్యవహారాలను ప్రజలు, దేవుడు చూస్తున్నారని.. కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలన్నారు. 'ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన నిరంకుశంగా సాగుతోంది. అరెస్ట్ విషయంలో పోసాని కృష్ణమురళికి వైసీపీ అండగా ఉంటుంది. రాష్ట్రంలో జరుగుతున్న వ్యవహారాలను ప్రజలు, దేవుడు చూస్తున్నారు. కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలి. పోసానికి వైసీపీ పార్టీ తరుపున న్యాయ పరంగా సహాయం అందిస్తాం. పార్టీకి సంబంధించిన సీనియర్ న్యాయవాదులతో లీగల్ గా ముందుకు వెళ్తామని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101